నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
# కుమ్రం భీం ఆసిఫాబాద్

సోమవారం 23 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 23, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12



మంచిర్యాల జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
విజయదశమి శుభాకాంక్షలు....
పల్లవి హాస్పిటల్
24 HRS EMERGENCY SERVICE
పిడియాట్రిక్ ఆర్థో, ట్రామా కేర్
బెల్లంపల్లి చౌరస్తా, కరూర్ వైశ్య బ్యాంక్ ప్రక్కన, జన్మభూమి నగర్, మంచిర్యాల. ఫోన్: 98493 73705, 93986 82448
డా॥ బి. రాజు
MBBS, MS Ortho (Osm)
(Orthopedic Surgeon)
డా॥ సాయిశ్వజ
MBBS, DCH (DNB)
పిల్లల ప్రత్యేక వైద్య నిపుణురాలు
(Pediatrician)
Orthopaedic Facilities :
Knee and Hip Replacement ◆ Advanced Trauma Surgeries ◆ Ilizarov and Deformity Correction ◆ Arthroscopic Knee & Shoulder Surgeries (Key Hole Surgeries) ◆ Spine Surgeries
Paediatric Facilities :
NICU & PICU ◆ Central Oxygen ◆ Ventilator ◆ Nebulization ◆ Phototherapy ◆ Lab, X-Ray & Pharmacy ◆ Immunization ◆ Adolescent Clinic ◆ CPAP, HFNC


# వాడవాడలా పూల వసంతం

.. మధ్యపేజీలో

- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ప్రధాన కూడళ్లలో ఆడిపాడిన మహిళలు
- కోలాటాలతో అలరించిన యువతులు
- వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ సంతోషం
- పోయిరా గౌరమ్మా.. అంటూ వీడ్కోలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు


మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మంచిర్యాల, కుమ్రం భీం** ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో పెట్టి ఆడిపాడగా, పుడమితల్లి పులకించిపోయింది. డీజే చప్పుళ్లు.. యువతులు కోలాటాల నడుమ ఊరూవాడా మారుమోగింది. ''బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తూ చిత్తూల బొమ్మ..'' పాటలతో హోరెత్తించారు. అనంతరం చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పోయిరా గౌరమ్మా.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికారు.

● అర్ధ శతాబ్దపు ఆకాంక్షలు నెరవేరే వేళ!

# గిరిజనేతరులకు ‘పోడు’ పట్టాలు

## ఇప్పటికే అర్హులైన ఆదివాసులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం

- ఈసారి అధికారంలోకి రాగానే గిరిజనేతరులకు పంపిణీ
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై హర్షాతిరేకాలు

..2లో..



**అడవి తల్లి ఒడిలో గిరిజనులు,** గిరిజనేతరులు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారు. జీవనోపాధి కోసం దశాబ్దాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. అడవులను నరికి సాగు చేసుకుంటుంటే పోలీసులు, రెవెన్యూ శాఖల వారితో నిత్యం ఘర్షణలు జరుగుతూ ఉండేవి. విసుగు చెంది పోడు భూములపై హక్కుల కోసం ఆందోళనలు చేసినా.. ఏండ్లపాటు పాలించిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదు. కేసులు నమోదు చేసి అవస్థలపాలు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిని గమనించిన బీఆర్ఎస్ సర్కారు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పోడు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు అందించింది. దీనికితోడు రైతుబంధు, రైతుబీమా కల్పించి ఆదుకుంటున్నది. తాజాగా.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో గిరిజనేతరులకు కూడా పోడుపై హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు. అర్ధ శతాబ్దపు ఆకాంక్షలు నెరవేరనుండగా, గిరిజనేతరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# విజయీభవ

● నేడు విజయదశమి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు
- ఆలయాలు ముస్తాబు ● రామ్‌లీలాకు సర్వం సిద్ధం

..7లో

**చెడుపై మంచి** సాధించిన విజయానికి ప్రతీకగా చెప్పుకునే విజయదశమి రానే వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఈ వేడుక జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. ఇక విద్యుద్దీపాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, కొత్త శోభ సంతరించుకున్నది. పలుచోట్ల రామ్‌లీల నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**- చెన్నూర్ టౌన్, అక్టోబర్ 22**




మా కస్టమర్లకు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
Happy Dussehra
HAPPY DHANTERAS
ఉత్తర తెలంగాణలో అత్యధిక కస్టమర్ల మన్ననలు పొంది... శ్రీ గంధం మొక్కలతో ప్లాట్స్‌ని అందించడంలో రారాజు... మీ అంజనీపుత్ర ఎస్టేట్స్
గుర్రాల శ్రీధర్
చైర్మన్
పిల్లి రవి
మేనేజింగ్ డైరెక్టర్ (MD)
అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రై॥ లి॥
ANJANI PUTRA ESTATES PVT. LTD.
ఆఫీస్ : 23-66/1, చున్నంబట్టి వాడ, 100 ఫీట్ల రోడ్ దగ్గర, మంచిర్యాల - 504208.
అంజనీపుత్ర ఎస్టేట్స్ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి కోహినూర్ సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ప్లాటినం సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి డైమండ్ సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి టౌన్ షిప్ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి నేచర్ సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి హైవే సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి శాండల్ సిటీ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ఎన్‌క్లేవ్ | అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ఐకన్ సిటీ